andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

కామారెడ్డి
జిల్లా వార్తలు
5
సోమవారం 20 అక్టోబరు 2025

మద్యం దుకాణాల టెండర్లకు గడువు పెంపు



కామారెడ్డి టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): 2025-27 సంవత్సరానికి మద్యం దుకాణాలకు శుక్రవారం వరకు మొత్తం 1,444 దరఖాస్తులు స్వీకరించామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంత్‌రావు తెలిపారు. స్వీకరణ తేది 23 వరకు పొడగించబడిందని తెలిపారు. 27న లాటరీ నిర్వహించి మద్యం దుకాణాలను కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

పేకాట ఆడితే చర్యలు తప్పవు : ఎస్పీ

కామారెడ్డి టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో పేకాట ఆడినందుకు ఇప్పటికే 81 మందిపై కేసులు నమోదు అయినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. రెండు రోజుల క్రితం వరకు ఆయా పోలీసుస్టేషన్‌ల పరిధిలో జరిపిన దాడుల్లో పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి నగదు, మొబైల్‌ఫోన్‌లు, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పేకాట ఆడిన వారిపై సంబంధిత పోలీసుస్టేషన్‌లలో కేసులు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఫామ్ హౌస్‌లలో, ఇళ్లలో, బహిరంగ ప్రదేశాల్లో పేకాట, ఇతర చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీసు కంట్రోల్ రూం నెం. 87126 86133 లేదా సంబంధిత పోలీసుస్టేషన్ అధికారులకు లేదా 100 డయాల్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో 85,312 నగదు, 41 మొబైల్స్, 9 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

23న ఖోఖో క్రీడాకారుల ఎంపిక

కామారెడ్డి టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఖోఖో సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ఎంపికలను ఈనెల 23న కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అతిక్‌హుల్లా తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారు ఒరిజినల్ ఆధార్‌కార్డు, జిరాక్స్‌తో పాటు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకుని ఉదయం 9 గంటలలోపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగేశ్వర్‌రావుకి రిపోర్టు చేయాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనభరించిన వారిని పెద్దపల్లి జిల్లాలోని ఇండియన్ మిషన్ హైస్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ, పురుషుల ఖోఖో పోటీల్లో పాల్గొంటారన్నారు. మిగిలిన వివరాలకు 85559 96271, 94942 59901, 96762 69988 నెంబర్‌లకు సంప్రదించాలని సూచించారు.

ఆర్టీఏ చెక్‌పోస్టుల్లో.. ఏసీబీ తనిఖీలు

- శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఏసీబీ సోదాలు
- రెండు చెక్‌పోస్టుల వద్ద రూ.87వేల 200 నగదు స్వాధీనం
- ఆర్టీఏ సిబ్బందితో పాటు ప్రైవేట్ వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు


సలాబాత్‌పూర్ చెక్‌పోస్టులో సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు

మద్నూర్/భిక్కనూరు అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : కామారెడ్డి జిల్లాలోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు అయిన సలాబాత్‌పూర్, 44వ జాతీయ రహదారిపై ఉన్న పొందుర్తి చెక్ పాయింట్లపై శనివారం అర్ధరాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఆదివారం ఉదయం వరకు ఏసీబీ సోదాలు కొనసాగాయి. వివరాలు.. మద్నూర్ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న సలాబాత్‌పూర్ రవాణా శాఖ చెక్‌పోస్టులో శనివారం అర్ధరాత్రి నుంచి అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో లెక్కల్లో లేని 36 వేల రూపాయల నగదును జప్తు చేయడంతో పాటు ప్రైవేట్ వ్యక్తి విధులు నిర్వహించడం గమనించినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం అర్ధరాత్రి నుంచి సలాబాత్‌పూర్ రవాణా శాఖ చెక్‌పోస్టుపై దాడులు చేశామని ఇందులో భాగంగా విధులు నిర్వహిస్తున్న ఏఎంవీఐతో పాటు కానిస్టేబుల్ శ్రీనివాస్, డీబీఏ ప్రదీప్, ప్రైవేట్ వ్యక్తి ఒకరు ఉన్నట్లు గమనించామన్నారు. ప్రైవేట్ వ్యక్తి పరారీ కాగా ఆయనను పట్టుకోవడంతో ఆయన వద్ద నుంచి రూ.10,200 జప్తు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా చెక్‌పోస్టులపై దాడుల్లో భాగంగానే భిక్కనూరు మండలంలోని జంగంపల్లి శివారులో ఉన్న చెక్ పాయింట్లపై దాడులు నిర్వహించామని ఏసీబీ అధికారులు వివరించారు. భిక్కనూరు చెక్ పాయింట్ వద్ద విధుల్లో ఉన్న ఏఎంవీఐ ఆఫ్రజోద్దిన్ వద్ద లెక్కకు రాని రూ.5వేలు కలుపుకుని ముగ్గురు ప్రైవేటు వ్యక్తుల వద్ద కలిపి రూ.51,300లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ తనిఖీ పూర్తి నివేదికను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా ఎవరినైనా అధికారులు లంచం అడిగితే తమ టోల్‌ఫ్రీ నెంబర్ 1064కు గానీ, తమకు గానీ 94404 46106కు కాల్ చేయడం, వాట్సప్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారిపేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందాల కేళి.. దీపావళి



- నేడే దీపావళి
- కిటకిటలాడుతున్న వ్యాపార సముదాయాలు
- బంతి పువ్వులకు భలే గిరాకీ
- ఆకాశాన్ని అంటుతున్న టపాకాయల ధరలు

కామారెడ్డి టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఆనందాల కేళి దీపావళి పండుగ రానే వచ్చేసింది. ఇంటిల్లి పాది కుటుంబ సభ్యులతో, పిల్లా పాపాలతో ఆనందంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం దీపావళి పండుగ జరుపుకునేందుకు ప్రజలు, వ్యాపారులు సిద్ధమయ్యారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో దీపావళి సందడి జోరందుకుంది. విద్యుత్ దీపాలతో వెదజల్లే దీపాలను గుమ్మం ముందు ఏర్పాటు చేసేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో మార్కెట్‌లో వ్యాపార సముదాయాలు కిటకిటలాడాయి. రోడ్లు జనాలతో నిండిపోయాయి. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడం, పంటలు మంచిగా పండడంతో గ్రామాల్లో సైతం పండుగ వాతావరణం కనబడుతోంది. దీపావళి పండుగలో ఓ శాస్త్రీయత కూడా ఇమిడి ఉంది. వానాకాలంలో నేలంతా చిత్తడి చిత్తడిగా మారి రోగక్రిములకు నిలయమైన సమయంలో వచ్చే పండుగ దీపావళి. ఈ పండుగ నాడు కాల్చే బాణాసంచా కాంతులకు, శబ్దాలకు, వాసనకు ఆయా క్రిమి కీటకాదులు నశించి వాతావరణం కొంత స్వచ్ఛతను సంతరించుకొనే అవకాశం ఉంది.

లక్ష్మీ పూజలకు సిద్ధం

దీపావళి పండుగ అంటే ప్రధానంగా గుర్తుకు వచ్చేది లక్ష్మీపూజలు. ఇళ్లలోని, వ్యాపార సముదాయాల్లోని, షోరూమ్‌ల్లోని పెద్ద సంస్థల్లోనూ పండుగ రోజు ప్రత్యేకంగా లక్ష్మీ పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. ముహూర్తాన్ని సైతం అర్చకుల సలహాలతో పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. షోరూమ్‌లు, దుకాణ సముదాయాల ఎదుట అరటి కొమ్మలు, మామిడాకులు, రంగు రంగుల పువ్వులతో పాటు విద్యుత్ కాంతుల దీపాలతో సుందరంగా అలంకరించారు. దీపావళీ పండుగ సందడి తెచ్చేసింది. పండుగ పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలో పండుగ సందడి నెలకొంది. రోడ్లన్నీ వ్యాపారాలతో సందడిగా మారింది. సుభాష్‌రోడ్, మాయాబజార్, జేపీఎన్ రోడ్ ప్రాంతాలతో పాటు కొత్త బస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తాలో రద్ది ఉంది. టపాకాయలు, పేనీలు, పూజల కోసం బంతిపూలు, ఫొటోఫ్రేమ్‌లు, వివిధ ఆకృతుల్లో దీపెంతల వ్యాపారాలు జోరుగా ఉన్నాయి. బట్టల, కిరాణ దుకాణాలు సైతం కిక్కిరిసిపోయాయి. పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు పట్టణానికి వచ్చి పండుగ సామగ్రి కొనుగోలు చేశారు.

జోరుగా సాగిన వ్యాపారాలు

తక్కువ సమయంలోనే ఎక్కువ లాభం కలిసి వచ్చే వ్యాపారాల వైపు చిరు వ్యాపారులు మొగ్గు చూపుతున్నారు. కేవలం రెండు మూడు నెలల్లోనే లక్షల రూపాయల వ్యాపారం కొనసాగిస్తున్నారు. జిల్లాలోని కామారెడ్డి పట్టణంలో సీజనల్ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం దీపావళి పండుగ రావడంతో దీపెంతలు, దొంతులు, పేనీలు, సేమియాలు, టపాసులు వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒక కామారెడ్డిలోనే రెండు నెలల కాలంలోనే సీజనల్ వ్యాపారం కోట్ల రూపాయాల్లో కొనసాగుతోంది. రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో ఫుట్‌పాత్ వ్యాపారం లాగానే కనిపిస్తున్నప్పటికీ లక్షల వ్యాపారం చేసి చిరు వ్యాపారులు సీజన్‌లో డబ్బులు సంపాదిస్తున్నారు. టపాసులు లక్షల వ్యాపారం కాగా దీపెంతలు, దొంతులు, సేమియాలు, పేనీలు వేల రూపాయాల్లో వ్యాపారం సాగిస్తున్నారు. ఈ సంవత్సరం గత ఏడాది కంటే తక్కువగానే వ్యాపారం సాగుతుందని చిరు వ్యాపారులు తెలిపారు. కొనుగోలు దారుల ఆసక్తిని (మిగతా 6వ పేజీలో)


దీపెంతలను కొనుగోలు చేస్తున్న మహిళలు


పేనీలు కొనుగోలు చేస్తూ..

పొలాల వద్దనే సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న దృశ్యం



దళారుల దోపిడీ

- సన్న రకం ధాన్యం రైతులను దగా చేస్తున్న దళారులు
- మద్దతు ధర కంటే తక్కువకే కొనుగోలు
- క్వింటాల్‌కు రూ.489 వరకు తక్కువగా కొనుగోళ్లు
- సన్నాలకు డిమాండ్ ఉన్నా నాణ్యత పేరుతో రైతులకు దగా
- కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల కొర్రి.. రాని తేమ శాతం
- దిక్కు తోచక దళారులకు విక్రయిస్తున్న రైతులు
- నష్టపోతున్న అన్నదాతలు
- జిల్లాలో 1.88 లక్షల మెట్రిక్ టన్నుల్లో సన్న రకం దిగుబడులు

కామారెడ్డి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సన్న రకం వరి ధాన్యాన్ని పండించిన రైతులను దళారులు దగా చేస్తున్నారు. సన్న రకం ధాన్యానికి మార్కెట్‌లో గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ నాణ్యత లేదని తాళ్లు ఉన్నాయంటూ తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ వానాకాలం సీజన్‌లో వేల ఎకరాల్లోనే సన్న రకం వరి వంగడాలను రైతులు సాగు చేశారు. ఎన్నో కష్టాలను అధిగమించి పండించిన ధాన్యాన్ని దళారులు గద్దల్లా తన్నుకపోతున్నారు. ప్రభుత్వం దొడ్డు, సన్న రకానికి ఒకే మద్దతు ధరను ప్రకటించింది. సన్నాలకు ప్రభుత్వం బోనస్ గత ఏడాది నుంచి ఇస్తుంది. అధికారులు కూడా సన్నాలను వేరుగా కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేసినా ఒక్క గింజ కూడా ఇప్పటి వరకు కొనుగోలు చేయలేదు. ఇదే అదనుగా భావించిన దళారులు సిండికేట్‌గా మారి రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. దళారులు పంట చేనుల్లోనే కళ్లాల వద్దనే సన్న రకం ధాన్యాన్ని రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేస్తుండటంతో పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా సన్నాల సాగు

జిల్లా రైతులు దొడ్డు రకంతో పాటు సన్న రకం వరి ధాన్యాన్ని ఎక్కువగానే సాగు చేస్తుంటారు. జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలం సీజన్‌లో 2.85 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఇందులో 2 లక్షల ఎకరాల్లో దొడ్డు రకం వరి సాగు కాగా 85వేల ఎకరాల్లో సన్న రకం వరి రైతులు సాగుచేశారు. సన్నరకం వరిని ఎక్కువగా బాన్సువాడ, నస్రూల్లాబాద్, బీర్కూర్, బిచ్కుంద, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి, లింగంపేట తదితర మండలాల్లో రైతులు సాగు చేశారు. అయితే సాగుకు తగ్గట్టుగా 1.88 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకం ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలో దొడ్డు రకానికి ఏ ధర ఉందో అదే ధర సన్నాలకు ఉంది. బహిరంగ మార్కెట్‌లో సన్నాలకు ఎక్కువగా ధర వస్తుందని ప్రభుత్వాలు చెప్పడంతో దిగుబడులు తక్కువ వచ్చినప్పటికీ సన్నాలనే సాగు చేశారు. తీరా బహిరంగ మార్కెట్‌లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా పలకడం లేదు.

బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధర కరువు

జిల్లాలో సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధర కరువవుతోంది. బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో ఈ సంవత్సరం వానాకాలం సీజన్‌లో బీపీటీకి, ఆర్ఎన్ఆర్, బాపట్ల, గంగా కావేరిలతో పాటు నూతనంగా బీపీటీ-95 సన్నరకం వరిని సాగు చేశారు. గతంలో ఇవి సాగు చేసిన రైతులకు మంచి ధర రావడంతో లాభాలను ఆర్జించారు. ఈ సారి కూడా అదే ఆశతో సాగు చేశారు. జోరుగా కురిసిన వర్షాలతో పంటను ఇళ్లలో నిల్వ చేసుకోలేక, గిట్టుబాటు ధరకు కొనే నాథుడే లేక దిక్కు తోచని (మిగతా 6వ పేజీలో)

కాంగ్రెస్ నుంచి టీడీపీలో చేరికలు



ముంబాజీపేటలో టీడీపీలో చేరిన నాయకులు

లింగంపేట, అక్టోబర్ 19, (ఆంధ్రజ్యోతి): తెలుగు దేశంతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమని టీడీపీ లింగంపేట మండలాధ్యక్షుడు భీంరావు అన్నారు. మండలంలోని ముంబాజీపేటలో ఆదివారం వివిధ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే తొమ్మిదినెలల్లో పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ తెలుగు రాష్ట్రాల్లో అనేక మార్పులు తెచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చంద్రబాబు ఆలోచనే అని తెలియజేశారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాశీరాం, గోపాల్, సాయిలు, గంగారాం, నారాయణ, శ్రీనులతో పాటు నాయకులు ఉన్నారు.

తెరవే ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ



పుస్తక ఆవిష్కరణ చేస్తున్న కవులు, రచయితలు

కామారెడ్డిటౌన్, అక్టోబరు19, (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రచయితల వేదిక (తెరవే) జిల్లా ఉపాధ్యక్షుడు, కవి, రచయిత గంగాప్రసాద్ రచించిన మేఘవిచ్ఛేదనం పుస్తకాన్ని ఆదివారం సురారం శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేఘవిచ్ఛేదనం పుస్తకంలో ఆలోచనత్మకమైన అంశాలున్నాయని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన తెరవే జిల్లాధ్యక్షుడు గఫూర్‌శిక్షక్ మాట్లాడుతూ సాహిత్యం సమాజాన్ని ఆలోచింపజేయాలని, మార్గదర్శకంగా నిలవాలన్నారు. సమాజానికి ఆపద వచ్చినప్పుడు తోడుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మోహన్‌రాజ్, పీతాంబర్, శ్యామ్‌కుమార్ మౌర్య, నర్సయ్య, తిరుపతిరావు, సంఘగౌడ్, వెంకటి,కందుకురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్

లింగంపేట, అక్టోబర్ 19, (ఆంధ్రజ్యోతి): లింగంపేట మండల కేంద్రంలో పెద్ద వాగునుంచి అక్రమంగా ఇసుకను రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై దీపక్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాజులు పెద్దవాగునుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడని పక్కా సమాచారం మేరకు పోలీసులు వాగు వద్ద కాపుకాసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసునమోదు చేశామన్నారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి



రవి మృతదేహం

బిచ్కుంద, అక్టోబరు19, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దదడ్గికి చెందిన నల్గొండవారి రవి విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రవి శుక్రవారం రాత్రి కాలకృత్యాలకు వెళ్లి పొలంగట్టు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు కాలుజారి పడ్డాడు. ఈ క్రమంలో అక్కడే గడ్డి కింద ఉన్న కరెంటు తీగ తగిలింది. దీంతో విద్యుత్‌షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తల్లి సరస్వతి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు.

వృద్ధురాలి అదృశ్యం



పొతగోని లక్ష్మి

కామారెడ్డిటౌన్, అక్టోబరు 19, (ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలం గొట్టి ముక్కుల గ్రామానికి చెందిన పొతగోని లక్ష్మి(65) శనివారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్రవంతి తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 8919797084 నంబర్‌కు సమాచారమివ్వాలన్నారు.

విధి నిర్వహణలో మున్సిపల్ కార్మికుడి మృతి

సుభాష్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగర పాలకసంస్థలో పనిచేస్తున్న కార్మికుడు ఘనపురం రామకృష్ణ విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెం దారు. నాగారం ప్రాంతంలోని డంపింగ్ యార్డులో చెత్తను ఖాళీ చేసి వస్తూ వాహనంలోనే ఛాతిలో నొప్పి ఉందని డ్రైవర్ నీలకంఠంకు చెప్పడంతో ఆయన అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. ప్రైవేటు అంబులెన్స్‌లో రామకృష్ణను ఆసు పత్రికి తరలించారు. అప్పటికే రామకృష్ణ మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించా రు. మృతుడు రామకృష్ణకు భార్య అనుష, కూతురు నివేదిత ఉన్నారు. రామకృ ష్ణ మృతికి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ బీఎల్‌టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంతాపం ప్రకటించారు.

చిన్నారులపై కుక్కల దాడి

సిరికొండ,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి):మండలంలోని కొండూర్‌లో ఇంటి ముం దు ఆడుకుంటున్న అద్వైత్‌పై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. చికిత్స నిమిత్తం సిరికొండ ఆసుపత్రికి తరలించగా.. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిరికొండలో మరో ఇద్దరు చిన్నారులను కుక్క గాయపర్చడంతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది. అలాగే ఒక గేదెను కూడా కుక్క గాయపర్చింది.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

బోధన్,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): మండలంలోని అమ్దాపూర్, చిన్న మావంది గ్రామాల్లో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్‌రెడ్డి తెలిపారు. అమ్దాపూర్‌లో నలుగురిని పట్టుకొని, వారి నుంచి రూ.6,180, చిన్నమావందిలో నలుగురిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.5 వేలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

గుర్జకుంటలో ఉద్రిక్తత

- ఒక కేసు విషయంలో ఏడుగురి అరెస్ట్
- గ్రామంలో పోలీసుల బందోబస్తు

భిక్కనూరు, అక్టోబరు 19, (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడంతో భిక్కనూరు మండలంలోని గుర్జకుంట గ్రామంలో ఆదివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు.. గ్రామానికి చెందిన కుంట ప్రభాకర్‌రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న ఇంటి ముందు ఉన్న పశువుల తొట్టెను వాస్తు కలవడం లేదని కూల్చివేశాడు. దీంతో గ్రామపెద్దలు పశువుల తొట్టెను ఎందుకు కూల్చేశావంటూ పంచాయతీ నిర్వహించి తిరిగి అదే స్థానంలో నిర్మించి ఇవ్వాలని ప్రభాకర్‌రెడ్డికి సూచించారు. తాను అదే స్థానంలో కాకుండా మరో స్థానంలో నిర్మించి ఇస్తానని గ్రామపెద్దలకు చెప్పగా వారు ఒప్పుకోలేదు. అదే స్థానంలో మళ్లీ కొత్తదానిని నిర్మించడానికి ప్రయత్నించారు. దీంతో ప్రభాకర్ రెడ్డి మనస్థాపంతో ఇంటి ముందు ఉన్న వాటర్‌ట్యాంకు ఎక్కి గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన ఏడుగురిని పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ.. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన గొల్ల రమేష్, గంగారెడ్డి, దాసరి సాయిరెడ్డి, గొల్ల సంతోష్, నీలంరెడ్డి, పుట్ట రమేష్, పెద్దరాజిరెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తును ఏర్పాటుచేశామన్నారు. ఈ మేరకు గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన వారు ఏమైనా మర్డర్లు చేశారా లేక దొంగతనం చేశారా రిమాండ్ చేసేంత పెద్దతప్పు ఏమి చేశారంటూ ప్రశ్నించారు. గ్రామంలో గత 40 ఏళ్ల నుంచి ఉన్న పశువుల తొట్టిని కూల్చివేసిన వ్యక్తిని మళ్లీ నిర్మించి ఇవ్వాలని సూచించినందుకు తెల్లవారుజమున వచ్చి అరెస్ట్‌లు చేస్తారా అని ప్రశ్నించారు.



పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం



ఆర్మూర్‌లో టీకాలు వేస్తున్న దృశ్యం

గాలికుంటు నివారణ టీకాలు

ముప్కాల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలం బస్వాపూర్ గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి గౌతమ్ రాజు ఆదివారం తెలిపారు. గ్రామంలోని 182 ఆవులు, గేదెలకు ఉచితంగా టీకాలు వేశామని తెలియజేశారు. అదే విధంగా వివిధ గ్రామాల్లోని రైతులు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీకాలు తప్పనిసరిగా వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐలపురం మల్లయ్య, కుమ్మరి మల్లయ్య, గంగమల్లయ్య, జాబు పెద్ద మల్లేష్, కుంట శ్రీనివాస్, పెద్ద మల్లయ్య, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు మల్లేష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు 19, (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఆదివారం వేశారు. మున్సిపల్ పరిధిలోని 1030 ఆవులు, బర్రెలకు సామూహికంగా పాద, నోటివ్యాధి టీకా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెటర్నరీ ఆసుపత్రి డాక్టర్ జీయోలుద్దిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాధ, తదితరులు పాల్గొన్నారు.



క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు

నిర్మాణంలో సమస్య.. అధికారుల స్పందన

రామారెడ్డి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలంలోని పోసానిపేట్ గ్రామానికి చెందిన తెడ్డు జ్యోతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అయితే ఇంటి నిర్మాణానికి విద్యుత్ తీగలు అడ్డంకిగా మారాయి. ఈ విషయాన్ని మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు ఆదివారం ఇంటి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రెండు స్తంభాలను వెంటనే మంజూరు చేసి విద్యుత్ లైన్లను తొలగించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘోత్త రెడ్డి, నిశాంత్, బండి రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రికి ఎమ్మెల్యే స్వాగతం

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ రాష్ట్రానికి వచ్చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్‌రావుతో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదివారం హైదరాబాద్‌లోని విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడి నుండి చార్మినార్‌లో రాజీవ్‌గాంధీ సంఘట్ సద్భావన కార్యక్రమానికి చేరుకుని ముఖ్యమంత్రి, మంత్రులతో చేటి అనంతరం ఆయనకు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించినట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానం ముఖ్య నేతలు పాల్గొన్నారు.



కేంద్ర మాజీ మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న తాహెర్ బిన్ హందాన్

ఆర్థిక దోపిడీని ప్రతిఘటిద్దాం

ఆర్మూర్ టౌన్, అక్టోబరు 19, (ఆంధ్రజ్యోతి): దేశాయి బీడీ యాజమాన్యం కార్మికుల వద్ద చేస్తున్న ఆర్థికదోపిడీని ఐక్యంగా ప్రతిఘటిదామని ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, బీడీ కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు ఏఎస్ పోశెట్టి అన్నారు. ఆదివారం పట్టణంలోని కుమార్ నారాయణ్ భవన్‌లో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. దేశాయి యాజమాన్యం చట్టవ్యతిరేకంగా కార్మికుల వద్ద రూ.పది చొప్పున కోట్ల డబ్బును దోపిడీ చేస్తుందని అన్నారు. బీడీ పరిశ్రమలో బీడీలు చేయించకుండా తినుబండారాలు అమ్మడం ఏ కార్మిక చట్టాలు యాజమాన్యానికి అనుమతించాయన్నారు. ఏ బీడీ కంపెనీలైనా కార్మికుల వద్ద ఆర్థిక దోపిడీకి పాల్పడితే సహించమన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ విఠల్ రావు, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఏఐయూకేఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవరాం, నూర్జన్, రమేష్‌బాబు, ముత్తెన్న, రమేష్, సత్తెవ్వ, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

భిక్కనూరు, అక్టోబరు 19, (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన పలువురి వ్యక్తుల కుటుంబాలతో పాటుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని బీఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకులు గంప శశాంక్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల గ్రామానికి చెందిన రాజయ్య, శామవ్వ, వంక స్వామి, కళావతి, భాస్కర్‌గౌడ్ మృతిచెందారు. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులను ఓదార్చి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న రవికుమార్, విఠల్‌కు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానన్నారు.

కామారెడ్డిటౌన్, అక్టోబరు 19, (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం క్యాసంపల్లి, ఇస్రోజీవాడికి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను ఆదివారం టీపీసీసీ ప్రధానకార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఇస్రోజీవాడికి చెందిన మచ్చభూమయ్య, కడారా రోజయ్య, దుబ్బాక ఎల్లయ్య అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. క్యాసంపల్లి గ్రామానికి సీనియర్ భూమని బాలరాజ్ పరిమర్శించాడు. మాజీ సర్పంచ్ అంజన్‌రెడ్డి తండ్రి ఇటీవల చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్‌లు శంకర్‌రావు, మామిండ్ల రమేష్, జూలురి సుధాకర్, పిడుగు సాయిబాబా, చాట్లవంశీ, పంపరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బస్వాపూర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న శశాంక్



కామారెడ్డిలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న దృశ్యం

దళారుల దోపిడీ

(5వ పేజీ తరువాయి)

స్థితులో రైతులు ఉన్నారు. ఒకవేళ నిల్వ చేసుకుందామంటే పెట్టుబడికి తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యత పేరుతో దండుకుంటున్న దళారులు

జిల్లాలో సన్న రకం ధాన్యం రైతులను దళారులు దండుకుంటున్నారు. ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికీ కొనుగోలు జరగకపోవడంతో ఇదే అదునుగా భావించి ప్రైవేట్ వ్యాపారులు దళారులతో కలిసి సన్న రకం వరి ధాన్యాన్ని తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ మంది రైతులు సన్నాలను సాగు చేశారు. దిగుబడులు తక్కువగా వస్తాయని తెలిసినప్పటికీ దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయరేమోనని సన్నరకం వరి వైపే మొగ్గుచూపారు. తీరా పంట చేతికొచ్చింది. చేతికొచ్చిన పంటను రోజుల తరబడి అలాగే ఉంచలేక తప్పని పరిస్థితుల్లో దళారులకు విక్రయిస్తున్నారు. అయితే సన్న రకం ధాన్యం నాణ్యత లేకపోవడం, తేమ శాతం లేదని తాళ్లు ఎక్కువగా ఉన్నాయంటూ పలు కారణాలతో దళారులు మద్దతు ధర కంటే క్వింటాల్‌కు రూ.489 వరకు తక్కువగా కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మద్దతు ధర 2,389 ఉండగా రూ.1900ల వరకే కొనుగోలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఇలా అదును చూసి దళారులు సన్న రకం రైతుల వద్ద తక్కువ ధరకే కొనుగోలు చేస్తుండటంతో రైతులు నష్టాల పాలవుతున్నారు. గిట్టుబాటు కాకపోయినా చేసేదేమి లేక అన్నదాతలు వారికే విక్రయిస్తున్నారు.

వ్యాపారులకు పరోక్ష సహకారం

జిల్లాలో మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యాపారులకు పరోక్ష సహకారం అందిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వరి కోతలు ప్రారంభం కాగానే మార్కెట్ యార్డుల్లో బీట్‌లు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు చేయలేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు, సన్న రకం ధాన్యానికే మద్దతు ధర లభిస్తోంది. సన్నరకం ధాన్యానికి గ్రేడ్ టు రకం కింద పరిగణిస్తున్నారు. అయితే గత సీజన్ నుంచి ప్రభుత్వం సన్నాలకు మద్దతు ధరతో కలిపి రూ.500ల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తోంది. బహిరంగ మార్కెట్‌లో సన్న రకం ధాన్యానికి డిమాండ్ ఉండటంతో వ్యాపారులకు పరోక్షంగా తోడ్పాటు అందిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ యార్డులలో బీట్ నిర్వహిస్తే వ్యాపారుల మధ్య పోటీ పెరిగి రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుంది. హైదరాబాద్, మిర్యాలగూడ జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన వ్యాపారుల దళారుల ద్వారా సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ, బిచ్కుంద మండలాల్లో దళారులు దుకాణాలు తెరిచి బహిరంగంగానే వ్యాపారం నిర్వహిస్తున్నా చర్యలు తీసుకున్న వారే లేకపోయారు.

కేంద్రాలను ప్రారంభించాం

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే జిల్లా అంతటా ప్రారంభించాం. ఇప్పటికే 427 కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేపడుతున్నాం. ఇప్పటి వరకు 4 కేంద్రాల్లో 179 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తే కొనుగోలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నాం. దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దు. కేంద్రాల్లోనే విక్రయించాలి.



జ్ఞాపిక అందజేస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

ధ్యాన మందిరంలో సంబురాలు

ఆర్మూర్ టౌన్ , అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నవనాథ సిద్దులగుట్ట సిద్దేశ్వ పిరమిడ్ ధ్యాన మందిరంలో 108 రోజులు, 108 గ్రామాల విజయోత్సవ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ సాయికృష్ణారెడ్డి రూపొందించిన ప్రతీ రోజు మూడు గంటల ధ్యానం, శాకాహారం గురించి నిర్వహించినందుకు వండర్ బుక్ఆఫ్ వరల్డ్ వారు గుర్తించి సాయికృష్ణరెడ్డికి అవార్డు, మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు చైర్మన్ విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎం.రాజేందర్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, లక్ష్మీ, ధ్యాన జగత్, కేశవరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో కార్యాలయ ఆవరణలో స్వచ్ఛభారత్

ఆర్మూర్ , అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మహాత్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయ ఆవరణ టెస్టింగ్ గ్రౌండ్‌లో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెట్లను తొలగించారు. దీంతో వాహనాల టెస్టు డ్రైవ్‌కు వచ్చిన వారిని ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రౌండ్‌ను విశాలంగా తీర్చిదిద్దారు. మహాత్మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, సభ్యులు సుంకె నిశాంత్, బోడమీది ప్రశాంత్, వేద రాజ్‌కుమార్, సుమన్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

రియాజ్‌ను కఠినంగా శిక్షించాలి

కామారెడ్డిటౌన్, ఆర్మూర్, బోధన్, అక్టోబరు 19, (ఆంధ్రజ్యో తి): నిజామాబాద్‌లోని సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్యచేసిన నిందితుడు రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేయాలని విద్యార్థిసేన జి ల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్ అన్నారు. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌పై దాడిచేసి హతమార్చడమంటే క్షమించరాని నేరమని మండిపడ్డారు. నిందితుడిని కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

● ఆర్మూర్ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల జిల్లా కేంద్రంలో రౌడీషీటర్ చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మకు శాంతి కలిగి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆయన చిత్రపటం వద్ద మౌనం పా టించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రమోద్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

● కానిస్టేబుల్‌ను హత్య చేసిన రియా జ్‌ను ఎన్‌కౌంటర్ చేయాలని బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బోధన్ ఏసీపీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు పసులోటి గోపికిషన్ మాట్లాడుతూ.. కానిస్టేబుల్ ప్రమోద్‌ను రియాజ్ అనే రౌడీ షీటర్ కత్తితో దాడి చేసి దారుణంగా హత్య చేయడం బాధకరమన్నారు.



బోధన్ ఏసీపీకి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఆనందాల కేళి.. దీపావళి

(5వ పేజీ తరువాయి)

బట్టి రెండు నెలల పాటు మాత్రమే దీపావళి సీజన్ వ్యాపారం సాగుతుందని వ్యాపారులు తెలిపారు. చిరు వ్యాపారులు కొనుగోలు దారులకు అందుబాటులో ధరలను ఉంచుతూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే ఈ సారి టపాకాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అయితే తామంతా సీజనల్ వ్యాపారం కోసం లక్షల రూపాయలు అప్పులు చేసి టపాకాయలను కొనుగోలు చేసి అమ్మకాలు జరుపుతుంటే పలు శాఖల సిబ్బంది పండుగ దగ్గరికి వచ్చాక నిబంధనలకు విరుద్ధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.

బంతి పువ్వులకు భలే గిరాకీ

దీపావళి పండుగ వచ్చిందంటే చాలు జిల్లా కేంద్రంతో పాటు ప్రధాన మండలాల్లోని బంతి పువ్వులకు భలే గిరాకీ నెలకొంటుంది. బంతిపువ్వులు, చామంతి పువ్వులు తదితర రకాల పువ్వులను వ్యాపారులు, ప్రజలు పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. ఇందుకోసం పువ్వుల వ్యాపారులు బంతిపువ్వులను, చామంతి పువ్వులను పక్క జిల్లాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో దిగుమతి చేశారు. ఈ పండుగకు మార్కెట్‌లో బంతి పువ్వులకు భలే గిరాకి ఉంది. పండుగ ఉండడంతో కొనుగోలు దారులు సైతం ధరను లెక్క చేయకుండా పువ్వులను కొనుగోలు చేశారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- కానిస్టేబుల్
ప్రియ 35- కాంతార
దర్శన్- మిరాయి

బాన్సువాడ

మహేశ్వరి	డ్యూడ్
వెంకటేశ్వర	తెలుసుకదా

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.150
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230



సమావేశంలో మాట్లాడుతున్న అగ్నిమాపకశాఖ అధికారి మదన్

బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలి

బాన్సువాడటౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండగ సందర్భంగా టపాకాయలు పేల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు వహించాలని బాన్సువాడ అగ్నిమాపక శాఖ అధికారి మదన్ అన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలు టపాకాయలు పేల్చేటపుడు దగ్గర ఉండాలన్నారు. ఇసుక, నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే అగ్నిమాపక అధికారులకు ఫోన్ చేయాలన్నారు.

ఎల్లారెడ్డి: దీపావళి సందర్భంగా ప్రజలు బాణసంచా కాల్చేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్లారెడ్డి ఫైర్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం ఫైర్ స్టేషన్‌లో జాగ్రత్తలతో కూడిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిలో ఇప్పటి వరకు వ్యాపారులు 16 పటాకుల దుకాణాలకు దరఖాస్తు చేసుకుంటే 16 మందికి లైసెన్సులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దుకాణాలను ప్రధాన రహదారికి వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దుకాణ యజమానులు పలు నిబంధనలు పాటించాలని లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. ప్రజలు బాణసంచ కాల్చే సమయంలో ప్రమాదవ శాత్తు మంటలు చెలరేగితే వాటిని ఎదుర్కొనేందుకు ముందుగా నీటి బకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.



ఎల్లారెడ్డిలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పత్తి విక్రయాలకు తప్పని ఎదురుచూపులు

మద్నూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలోనే అతిపెద్ద మార్కెట్‌గా పేరుగాంచిన మద్నూర్ పత్తి మార్కెట్లో ఇప్పటి వరకు కొనుగోళ్ల ప్రారంభం కాలేదు. దీంతో పంట చేతికొచ్చినా విక్రయాలు జరగకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయకపోవడంతో రైతులు ఎదురు చూస్తున్నారు. మద్నూర్ పత్తి మార్కెట్‌కు మెదక్, నారాయణఖేడ్, జహీరాబాద్ పరిసరాల జిల్లాల నుంచి రైతులు పత్తి విక్రయించేందుకు వస్తారు. మండల కేంద్రంలో గతేడాది 7 జిన్నింగు మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఈ ఏడాది ఎన్ని ఏర్పాటు చేస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉన్నా.. ఇంతవరకు ప్రారంభించకపోవడంతో కర్షకులకు ఎదురుచూపులు తప్పడం లేదు.



మద్నూర్‌లో జిన్నింగ్ మిల్లులకు తీసుకొచ్చిన పత్తి (ఫైల్)

దీపావళి పండుగ శుభాకాంక్షలు

బాన్సువాడటౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబీకులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని, టపాసులు పేల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

భారతీయ కిసాన్ సంఘ్ కమిటీ ఎన్నిక



ఎల్లారెడ్డి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వీకేవీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మండల భారతీయ కిసాన్ సంఘ్ నూతన కమిటీని ఎన్నుకోన్నారు. అధ్యక్షులుగా ఇరుసాల రాములు, ఉపాధ్యక్షులుగా అక్కం నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా జంగిటి రవికుమార్, ఉప ప్రధాన కార్యదర్శిగా పోశెట్టి వెంకన్న, కర్రె నారా గౌడ్, గడ్డమీద సురేందర్ మరి ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భారతీయ కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి అంబెర్ ఆనంద్ రావు, సీజీఆర్‌ఎఫ్ మెంబర్ రాజా గౌడ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్రావు, యువ ప్రము మనోహర్‌రెడ్డి, రాజిరెడ్డి, కాంతారెడ్డి, పలు గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు రైతులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులంతా సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చన్నారు.

పోచారం వద్ద గుట్ట తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్థులు

నాగిరెడ్డిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోచారం గ్రామ శివారులోని పోచారం ప్రాజెక్టు పక్కన గల ఏనె గుట్టను కేపీసీ సంస్థ రోడ్డు కాంట్రాక్టర్ అనుమతులు లేకుండా తవ్వుతున్న గుట్ట తవ్వకాలను ఆదివారం గ్రామస్థులు అడ్డుకున్నారు. కొన్ని రోజులుగా ఈ గుట్టను త్రవ్వుతుండడంతో విషయం తెలుసుకున్న పోచారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థు లు గుట్ట త్రవ్వకాలు జరుపుతున్న ప్రాంతానికి వెళ్లి త్రవ్వకాల పనులను అడ్డుకొని పనులను నిలిపివేశారు. గ్రామ సమీపంలో ఈ గుట్ట ఉండటంతో, గుట్టను త్రవ్వడం వల్ల రానున్న రోజుల్లో ఇదివరకు కురిసిన భారీ వర్షాలు మరోసారి ఇలాంటి భారీ వర్షాలు గనక కురిస్తే పోచారం ప్రాజెక్టు భారీ వరద నీరు గ్రామంలోకి వచ్చే ప్రమాదముందని, తద్వారా గ్రామానికి పెను ప్రమాదం సంభవించించే అవకాశం ఉంటుందని గ్రామస్థులు వాపోయారు. ఏనేగుట్ట త్రవ్వకం పనులను సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్ సంస్థ యాజమాన్యం వెంటనే నిలిపియాలని, పనులు నిలిపివేయకుంటే ఆందోళన చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు. దీంతో సంబంధిత సంస్థ కాంట్రాక్టర్ ప్రతినిధి తమ యజమానికి గుట్ట తవ్వకాలను గ్రామస్తులు అడ్డుకున్నారన్న విషయాన్ని వివరించి త్రవ్వకం పనులను నిలిపేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సరంచులు నర్సాగౌడ్, గోపాల్ గౌడ్, శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ యాదయ్య, గ్రామ పెద్దలు బాపూరావు, మల్లారెడ్డి, కిరణ్ కుమార్, సంగమేష్, రమేష్, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పోచారంలో గుట్ట తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్థులు

అడ్డగోలుగా కల్వర్టు నిర్మాణం

● రైతుల ఇక్కట్లు



బరంగ్‌ఏడ్గిలో కల్వర్టు వద్ద ప్రమాదకరంగా మారిన దృశ్యం

బీర్కూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామంలో నల్ల పోశమ్మ మందిరం నుంచి డబుల్ బెడ్ రూం ఇళ్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం 1.70 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే సదరు కాంట్రాక్టర్ రహదారిలో మొదట కల్వర్టుల పని చేపట్టాడు. ఆ రహదారిలో రెండు చోట్ల సిమెంట్ పైపులు పరిచి మొరం వేసి చదును చేసి చేతులు దులుపుకున్నా డు. ఇదిలా ఉండగా ఇటీవల మంజీరా పరివాహక ప్రాంతంలో వరి కోతలు ప్రారంభం అయ్యా యి. కోసిన వరి ధాన్యాన్ని లారీలలో బయటకు తీసుకు రావడానికి ప్రయత్నించగా లారీలు కల్వర్టు లలో కురుకుపోతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్వర్టుల నిర్మాణం సరిగ్గా చేపట్టకపోవడం వల్ల లారీలు మట్టిలో కూరుకుపోతున్నాయని రైతులు ఆవేదన చేస్తున్నారు.


మీకు మీ కుటుంబ సభ్యులకు
దీపావళి
శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతికి 23వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
మదన్ మోహన్ ఎమ్మెల్యే, ఎల్లారెడ్డి నియోజకవర్గం


దీపావళి శుభాకాంక్షలు
కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు, ప్రజలకు,
అధికార యంత్రాంగానికి,
ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి
శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతికి 23వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభినందనలతో...
అల్లాపూర్ కుషాల్
అధ్యక్షులు
పుట్ట శ్రీనివాస్ రెడ్డి
ప్రధాన కార్యదర్శి
PRTU కామారెడ్డి జిల్లా శాఖ


దీపావళి శుభాకాంక్షలు
కామారెడ్డి జిల్లా ప్రజలకు,
అధికార యంత్రాంగానికి,
ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు,
కార్మికులకు, మహిళలకు
దీపావళి
శుభాకాంక్షలు
శుభ దీవాలీ
అభినందనలతో...
ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కామారెడ్డి జిల్లా భూగర్భ గనుల శాఖ


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దీపావళి
శుభాకాంక్షలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దీపావళి
శుభాకాంక్షలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దీపావళి శుభాకాంక్షలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
లింగంపేట పంచాయతీ అభివృద్ధికి
కృషి చేస్తూ.. మాకు అన్ని విధాల
సహకరిస్తున్న అధికారులకు,
నాయకులకు, రైతులకు, ప్రజలకు
దీపావళి
శుభాకాంక్షలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దీపావళి శుభాకాంక్షలు
బీజేపీ మండల పార్టీ-లింగంపేట


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శుభ దీవాలీ
మండల ప్రజలకు 24/7 అన్నికాల వైద్య సేవలు అందిస్తున్నాం
ప్రతి ఇంట సిరుల పంటలు పండాలని, కొత్త కాంతులతో,
సుఖసంతోషాలతో, అందరి జీవితాల్లో వెలుగులు
మరియు ఆనందాన్ని నింపాలని, ఈ దీపావళి పండుగ
సంతోషాలను మరియు శ్రేయస్సును తెచ్చి, మీకు నిజమైన
ఆనందాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాము హ్యాపీ దీపావళి...
అధికారులకు, ప్రజాప్రతినిధులకు మండల నాయకులకు,
రైతులకు, ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
BHMS (MD)
MBBS
మండల ప్రజలకు 24/7 అన్నికాల వైద్య సేవలు అందుబాటులో కలవు
అజయ్ హాస్పిటల్
అమృత కాంప్లెక్స్, మండల ఆఫీస్ దగ్గర, మెయిన్‌రోడ్, లింగంపేట. సెల్: 9502128696


దీపావళి
శుభాకాంక్షలు
సాయిరామ్ (గోకుల్)


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఈ దీపావళికి ప్రతీ ఇంట సిరుల పంటలు పండాలని
కొత్త కాంతులతో, సుఖసంతోషాలతో ఆనందంగా
గడపాలని కోరుతూ... అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మండల నాయకులకు, రైతులకు, ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
M/s శ్రీ సాయికృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్
శ్రీ సాయి మాధవ రైస్ ఇండస్ట్రీస్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దీపావళి శుభాకాంక్షలు
లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శుభ దీవాలీ
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం
ప్రజా ఉద్యమానికి సిద్ధమైన కవితక్క కు
దీపావళి పండుగ సంతోషాలను మరియు శ్రేయస్సును,
ఆనందాన్ని ఇవ్వాలని కోరుకుంటూ హ్యాపీ దీపావళి...
అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మండల నాయకులకు, రైతులకు, ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
ఎదురుగట్ల సంపత్ గౌడ్
తెలంగాణ రాష్ట్ర జాగృతి - కామారెడ్డి జిల్లా


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అబ్దుల్ వాహాబ్
ఆల్ మయూర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్స్ అండ్ హార్డ్‌వేర్
లింగంపేట్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దీపావళి శుభాకాంక్షలు
లింగంపేట మండల బీఆర్ఎస్ పార్టీ